క్లుప్తంగా

సచివాలయ సందర్శన



మాట్లాడుతున్న శిరీష

ఉదయగిరి: మండలంలోని శకునాలపల్లి సచివాలయాన్ని గురువారం కేరళ లోకల్ అడ్మినిస్ట్రేషన్ బృంద సభ్యురాలు శిరీష సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న తమ బృందం రాష్ట్రంలోని పలు పంచాయతీపై అధ్యయనం చేసి ఐఎస్ఓ ధ్రువీకరణ పత్రం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆడిట్ నిర్వహించి ధ్రువీకరణ పత్రం జారీ చేస్తామని, దాని కాలవ్యవధి మూడేళ్లని తెలిపారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులతో ఆమె సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఈఓపీఆర్డీ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

సాయిసన్నిధిలో అన్నసంతర్పణ



అన్నసంతర్పణలో పాల్గొన్న భక్తులు

వరికుంటపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలోని సాయి సన్నిధిలో గురువారం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. ఆలయ నిర్మాణ దాతలు సుంకర వెంకటాద్రి – సృజన దంపతుల మనవడు విరాట్‌సాయి పుట్టినరోజును పురస్కరించుకుని స్వామివారికి అభిషేకాలు, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

డీఈఈ బాధ్యతల స్వీకరణ



డీఈఈ చంద్రమౌళిని సన్మానిస్తున్న ఈఈ వెంకటేశ్వర్లు

ఉదయగిరి: జలవనరులశాఖ ఉదయగిరి డీఈఈగా ఎస్.చంద్రమౌళి గురువారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, స్థానిక ఏఈలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ఇరిగేషన్ పరంగా అవసరమైన పనులు మంజూరు చేయించి రైతుల అవసరాలు తీరుస్తామని తెలిపారు.

గంగమ్మతల్లికి పొంగళ్లు

కలిగిరి: మండలంలోని వీరారెడ్డిపాళెంలో గ్రామస్తులు గురువారం గంగమ్మతల్లికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండేలా చూడాలని మొక్కుకున్నారు.

కుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు

ఉదయగిరి: మండలంలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి బీసీకాలనీ, లింగమనేనిపల్లి, కృష్ణారెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం వీధికుక్కల దాడిలో నలుగురు చిన్నారులకు తీవ్రగాయాలయ్యాయి. ఆసిఫ్, అంజి, మోక్షిత్, నాగయ్య అనే చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని ప్రథమ చికిత్స కోసం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చిన్నారులతోపాటు జీవాలు, గేదెలపై కూడా కుక్కలు దాడి చేస్తున్నాయని ఆయా గ్రామస్తులు వాపోయారు. సంబంధిత అధికారులు, పంచాయతీ పాలకులు స్పందించి కుక్కల బెడద నుంచి తమను కాపాడాలని గ్రామస్తులు కోరారు.

పెన్‌కాక్ సిలాట్ విజేతకు అభినందనలు



ఆత్మకూరు: పట్టణంలోని గిరిజనకాలనీకి చెందిన పి.సాయికిరణ్ ఇటీవల కేరళలో జాతీయస్థాయిలో జరిగిన పెన్‌కాక్ సిలాట్ (మార్షల్ ఆర్ట్స్)లో బంగారు పతకం సాధించిన నేపథ్యంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడు, న్యాయవాది నందా ఓబులేసు ఆధ్వర్యంలో సాయికిరణ్‌ను గురువారం అభినందించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సాయి కుమార్‌కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.

ప్రజలకు వరం.. ఆరోగ్య సురక్ష

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరు: ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



ఏఎస్‌పేటలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న వైద్యశిబిరం

ఆత్మకూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరమని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది సుమారు 1000 మందికిపైగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి కేస్‌షీట్లు జనరేట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేసి రోగుల వివరాలు నమోదు చేసుకొని వైద్యశిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నారని తెలిపారు. పేదల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందనేందుకు ఈ కార్యక్రమమే నిదర్శనమన్నారు. జనరల్, గైనిక్, కంటి వైద్యం, ఆర్థో తదితర ప్రత్యేక వైద్యనిపుణులతో పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష కేస్ షీట్, మందుల కిట్‌లను ఎమ్మెల్యే చేతులమీదుగా రోగులకు అందజేశారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల అందజేత

మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్ సొంత నిధులతో 15 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు సిద్ధం చేయడంతో వాటిని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సాధు కరుణకుమారి, మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వర రావు, చైర్‌పర్సన్ జి.వెంకటరమణమ్మ, కంటి వైద్యురాలు డాక్టర్ శార్వాణి, సీహెచ్‌సీ వైద్యాధికారి షేక్ అస్మా, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఏఈ వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు, నాయకులు ఐవీ రమణారెడ్డి, షేక్ ముజీబ్, సయ్యద్ జమీర్, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కలాం, కేతా రవి, కొప్పోలు వెంకటేశ్వర్లు, కొండా చిన్నవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పడమటికంభంపాడులో..

సోమశిల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని అనంతసాగరం ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ తెలిపారు. గురువారం పడమటికంభంపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంపూర్ణమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆమె పరిశీలించారు. పలువురికి జాబ్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు రాధమ్మ, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, పరిశీలకుడు ఎస్.హజరత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ఆత్మకూరురూరల్: ప్రజారోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలోని వెన్నవాడ సచివాలయం పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ జగన్నాథం లక్ష్మమ్మ, పడకండ్ల సర్పంచ్ మాముడూరు నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కంభంశెట్టి ప్రమీల, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ తదితరులు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో రోగులకు అవసరమైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను పరిశీలించారు. రోగులకు కేస్ సీట్లు, మందుల కిట్ అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ దేవానంద్, డాక్టర్ అనూష, వైఎస్సార్‌సీపీ నాయకులు దిశించర్ల ప్రసాద్, జగన్నాథం ప్రసాద్, దాడి శ్రీనివాసులునాయుడు, నాయబ్‌రసూల్, నూనె ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌పేటలోని జెడ్పీ హైస్కూల్‌లో..

అనుమసముద్రంపేట: మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్న వైద్యసేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ భాస్కర్ సూచించారు. గురువారం ఏఎస్‌పేటలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది వైద్యసేవలు పొందుతున్నారని తెలిపారు.

పడమటిపాళెంలో..

సంగం: మండలంలోని పడమటిపాళెంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓతోపాటు సర్పంచ్‌లు కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి, మానికల చందన్‌కుమార్, వార్డు సభ్యుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటితీర్థంలో..

చేజర్ల: మండలంలోని కోటితీర్థం సచివాలయ పరిధిలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్, ఆర్బీకేలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన 397 మందికి డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులునాయుడు, వైద్యులు మెహతాబ్, నవీన్, గిరీష్, రాకేష్, సచివాలయాల పరిశీలకుడు కొండా వెంకటేశ్వర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ గోతం వెంకటసుబ్బయ్య ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా, కార్యదర్శి శీనయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపాళెంలో..

కావలి: కావలి రూరల్ మండలం తాళ్లపాళెం గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రతి కుటుంబానికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు జంపాని రాఘవులు, సర్పంచ్ సురేష్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం–5 పరిధిలో..

వింజమూరు(ఉదయగిరి): వింజమూరులోని సచివాలయం–5 పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యనిపుణులు 575 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేష్, జెడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, సర్పంచ్ ఎస్.సుజన తదితరులు పాల్గొన్నారు.

జి.చెరువుపల్లిలో..

ఉదయగిరి: మండలంలోని జి.చెరువుపల్లిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యనిపుణులు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీఎం ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, వైద్యులతోపాటు సర్పంచ్ గీత, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, శేఖర్, నాయకులు ఏడుకొండలు, సుబ్బరాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

తోటలచెరువుపల్లెలో..

వరికుంటపాడు: మండలంలోని తోటచెరువుపల్లె గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు వైద్యశిబిరాన్ని, పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చేవూరి శ్రీదేవి, ఈఓపీఆర్డీ సికిందర్, వైద్యాధికారిణి ఆయేషా, సర్పంచ్ పి.పెద్దమౌలాలి, సొసైటీ అధ్యక్షుడు జి.రామాంజనేయులు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ డి.ఎర్రా ఓబయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ జిలానీబాషా, జేసీఎస్ కన్వీనర్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యురాలు పి.లక్ష్మమ్మ, చెన్నంపల్లి సర్పంచ్ వై.ప్రభాకర్‌రెడ్డి, నాయకుడు కె.కొండయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి, కార్యదర్శి సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

దుత్తలూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలతో పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు లెక్కల లక్ష్మీకాంతమ్మ అన్నారు. గురువారం మండలంలోని బోడవారిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా గ్రామాల్లోనే నిపుణులైన వైద్యులతో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందిస్తున్నారన్నారు. అనంతరం రోగులకు మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు మండ్ల శివ, సర్పంచ్‌లు కొండారెడ్డి, తిప్పిరిబోయిన వెంగయ్య, ఎంపీటీసీ సభ్యులు ఓబులమ్మ, వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ఎల్‌పీ కొండారెడ్డి, రామిరెడ్డి విజయ్‌రెడ్డి, బంకా ప్రసాద్‌రెడ్డి, వెంగళరెడ్డి, చుండి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

పోలంపాడులో 417 మందికి వైద్యపరీక్షలు

కలిగిరి: మండలంలోని పోలంపాడులో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 417 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యనిపుణులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్‌వీ కళాధర్‌రావు, వైద్యాధికారిణి గీతారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, నాయకులు పాలూరు కొండారెడ్డి, నర్రావుల అంకిరెడ్డి, బాపతు శ్రీనివాసులురెడ్డి, పూసాల అక్కపునాయుడు, యలపల తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.



సోమశిల: పడమటికంభంపాడులో..



ఆత్మకూరురూరల్: మందుల కిట్ అందజేస్తున్న అధికారులు, నాయకులు



సంగం: పడమటిపాళెంలో..



కావలి: బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్న కావలి ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి



కలిగిరి: పోలంపాడులో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు



చేజర్ల: కోటితీర్థంలో..



వింజమూరులో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో..



ఉదయగిరి: జి.చెరువుపల్లిలో



వరికుంటపాడు: తోటచెరువుపల్లెలో..



దుత్తలూరు: బోడవారిపల్లిలో..

ఆహా క్యాంటీన్ల ద్వారా పేదలకు ఆహారం

- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



ఆహా క్యాంటీన్‌ను ప్రారంభించి ఆహార పదార్థాలను కొనుగోలు చేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: పొదుపు మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆహా క్యాంటీన్ల ద్వారా ప్రజలకు మంచి ఆహారం అందుతుందని, వీటిపై విస్తృత ప్రచారం నిర్వహించి మహిళలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ సమీపంలో సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌ను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆహా క్యాంటీన్లు నిర్వహించేందుకు మెప్మా రుణాలు మంజూరు చేయించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. క్యాంటీన్‌లోని ఆహార పదార్థాలను ఎమ్మెల్యే కొనుగోలు చేసి రుచి చూశారు. ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించకుండా ప్రత్యామ్నాయంగా ఆకులతో, పేపర్లతో తయారు చేసిన కప్పులు, బ్యాగులు వినియోగించాలని సూచించారు. అనంతరం పొదుపు మహిళలు ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. మహిళలు తయారు చేసిన బుట్టలు, అల్లికలు, వస్త్రాల విక్రయాలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని మెప్మా పీడీ రవీంద్రకు సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార కౌంటర్లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సాధు కరుణకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ జి.వెంకటరమణమ్మ, మెప్మా సీఎంఎం అంకయ్య, సీసీ మాధవి, టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు గంధళ్ల లక్ష్మి, ఉపాధ్యక్షురాలు ప్రమీల, ఆర్‌పీ సుష్మ, సునంద, అంగన్‌వాడీ కార్యకర్త రాధమ్మ, నాయకులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా సాగుదాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి, చిత్రంలో ఎంపీలు విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు



కార్యక్రమానికి హాజరైన ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు నియోజకవర్గ సమీక్ష సమావేశం నెల్లూరు రూరల్‌లోని కనుపర్తిపాడులో ఉన్న వీపీఆర్ కన్వెన్షన్‌లో గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ వేణుంబాక విజయసాయిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు అందించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకుసాగాలని పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

మెట్టప్రాంత అభివృద్ధికి చొరవ చూపం



ఎంపీ విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మల్లు సుధాకర్‌రెడ్డి

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మెట్టప్రాంతమైన మర్రిపాడు మండలంలో హైలెవల్ కెనాల్ రెండు దశల నిర్మాణం, దెబ్బతిన్న రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయించి అభివృద్ధికి చొరవ చూపాలని జెడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వేణుంబాక విజయసాయిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం నెల్లూరు రూరల్‌లోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గాల సమీక్ష సమావేశం సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డిని సుధాకర్‌రెడ్డి కలిసి మాట్లాడారు.

గురుకుల పాఠశాల తనిఖీ

చేజర్ల: మండలంలోని ఆదూరుపల్లిలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలను జిల్లా సమన్వయ అధికారి టి.హేమలత గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. బాలికలకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయినులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ, వైస్ ప్రిన్సిపల్ నాగలలిత, బుచ్చి గురుకులం ప్రిన్సిపల్ జయలక్ష్మి, కోడూరు ప్రిన్సిపల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

నేడు గంధ మహోత్సవం

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం డీసీపల్లి మజరా గ్రామమైన ఖాన్‌సాహెబ్‌పేటలో శుక్రవారం శ్రీహజ్రత్ సయ్యద్ కరిముల్లాషా ఖాదరి ఉరుసు కాలేషా ఫిర్ మస్తాన్‌వలి బాబా దర్గా వద్ద గంధ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఖవ్వాలి, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులకు అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. 14వ తేదీ తెల్లవారుజామున గంధ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అపస్ మండల కార్యవర్గం ఎన్నిక



సోమశిల: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతసాగర మండలశాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతసాగరంలోని టీజేఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అపస్ రాష్ట్ర కార్యదర్శి పలుకూరి వెంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా మలిశెట్టి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా నల్లిబోయిన వెంకయ్య, ఆర్థిక కార్యదర్శిగా మద్దినేని శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడిగా చెన్నూరు శ్రీనివాసులురెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో అపస్ జిల్లా కార్యదర్శులు రాఘవరెడ్డి వెంకటరమణారెడ్డి, పీసీవీ రాఘవరెడ్డి, డివిజన్ నాయకులు కృష్ణారెడ్డి, బాలకృష్ణ, ఎం.వెంకటేశ్వర్లు, వెంకురెడ్డి, అనిల్‌కుమార్, మాధవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కనగిషీ కేంద్రం గుర్తింపునకు కృషి



చెక్కనగిషీ కేంద్రంలో ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఆరాధన తదితరులు

ఉదయగిరి: ఉదయగిరిలోని చెక్కనగిషీ కేంద్రానికి జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా తనవంతు కృషి చేస్తానని ఇన్వెస్ట్ ఇండియా ఏజెన్సీ సీనియర్ కన్సల్టెంట్ ఆరాధన తెలిపారు. పట్టణంలోని దిలావర్‌భాయి వీధిలో ఉన్న చెక్కనగిషీ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించి అక్కడ తయారు చేస్తున్న వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఒక జిల్లా ఒక ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా అవార్డుల కోసం దేశీయస్థాయిలో 530 ఉత్పత్తి నమూనాలు వచ్చాయన్నారు. అందులో 14 ఉత్పత్తులు ప్రాథమిక స్థాయిలో ఎంపిక కాగా, అవి మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఉండడం గమనార్హమన్నారు. ఆ 14లో ఉదయగిరి చెక్కనగిషీ కేంద్రం కూడా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించి ఇక్కడి స్థితిగతులు పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం కేంద్రం నిర్వాహకులు ఆమెను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, శాండులూం అండ్ టెక్స్‌టైల్స్ ఏఈ ఆనందకుమార్, జిల్లా పరిశ్రమల అధికారి సుధాకర్, ఎస్‌బీసీ అధికారి సుధాకర్, నాబార్డు మేనేజర్ రాకేష్‌సింగ్, తహసీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి, ఏపీఎం ఖాజారంతుల్లా, కేంద్రం నిర్వాహకులు గౌసియాబేగం, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ

సోమశిల: వైఎస్సార్‌సీపీ అనంతసాగరం మండల నాయకుడు బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి తండ్రి తిరుపాల్ రెడ్డి నెల్లూరులోని అపోలో వైద్యశాలలో ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో గురువారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. తిరుపాల్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జేసీఎస్ మండల కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఉన్నారు.